



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం




సంపుటి : 3 | సంచిక : 339 | ఆగస్టు 7 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-




**మన దునియా,వరంగల్ జిల్లా,నల్లబెల్లి,ఆర్షనపల్లి:ఆగస్టు 06**

వరంగల్ జిల్లా ఆర్షనపల్లి గ్రామపంచాయతీలో ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన పలు ఆరోపణలు ప్రస్తుతం గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పంచాయతీ నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపులు, పరిపాలనా విధానాల్లో నిబంధనలు పాటించలేదనే అనుమానాలను గ్రామస్థులు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఇప్పటివరకు బహిరంగంగా స్పందించకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. గ్రామంలో వినిపిస్తున్న ఆరోపణల్లో వాస్తవం ఎంత? పంచాయతీ రికార్డులు, ఆర్థిక లావాదేవీలు నిబంధనలకు అనుగుణంగా జరిగాయా?

(మిగతా 2వ పేజీలో..)

## విద్యార్థులతో రాహుల్ గాంధీ సభకు అనుమతి రద్దు.. యూపీలో రాజకీయ దుమారం

- విద్యార్థులతో రాహుల్ సభకు అనుమతి నిరాకరణ
- ప్రయాగ్‌రాజ్‌లో రాజకీయ వివాదం
- వర్షాలు, భద్రత కారణమని వివరణ
- బీజేపీపై కాంగ్రెస్ ఆరోపణలు
- భయపడే అనుమతులివ్వడం లేదని వ్యాఖ్య
- నిర్ణయాన్ని తప్పుబట్టిన విపక్షాలు

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విద్యార్థులతో నిర్వహించనున్న 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమం చుట్టూ రాజకీయ వివాదం చెలరేగింది. ఆగస్టు 8న ప్రయాగ్‌రాజ్‌లోని కేపీ గ్రౌండ్‌లో జరగాల్సిన సభకు ఇచ్చిన అనుమతిని చివరి నిమిషంలో రద్దు చేయడంతో కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.కేపీ గ్రౌండ్ నిర్వహణ బాధ్యతలు చూసే కాయస్థ పాఠశాల ట్రస్ట్..

(మిగతా 2వ పేజీలో..)



## బట్టకాల్చి మీదేస్తే ఊరుకునేది లేదు..

### కాంగ్రెస్ నేతలకు హరీశ్ రావు మాస్ వార్నింగ్



**మన దునియా,హైదరాబాద్: ఆగస్టు 06**

తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ముఖ్యనేత, మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఇవాళ ఆయన నగరంలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఆధునిక యుగంలో కూడా రాష్ట్రంలో వర్షాలు కురవద్దంటూ తాను క్షుద్రపూజలు చేశానని కాంగ్రెస్ నేతలు తనపై నిందలు వేయడం సిగ్గుచేటని అన్నారు. రాజకీయాల్లో విమర్శలకు కూడా ఓ హద్దంటూ ఉంటుందని.. ఏదిపడిదే

(మిగతా 2వ పేజీలో..)

## వీసా నిబంధనలపై సీఎం రేవంత్ విజ్ఞప్తి.. సానుకూలంగా స్పందించిన అమెరికా

- అమెరికా రాయబారితో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ
- H-1B వీసా నిబంధనలు సరళం చేయాలని వినతి
- తెలంగాణ విద్యార్థులకు వీసా స్లాట్లు పెంచాలన్న సీఎం
- రాష్ట్రంలో పెట్టుబడులకు అమెరికా కంపెనీలకు ఆహ్వానం
- సీఎం విజ్ఞప్తులపై సానుకూలంగా



స్పందించిన అమెరికా రాయబారి

హెచ్-1బీ వీసా నిబంధనలను సులభతరం

(మిగతా 2వ పేజీలో..)

## ఆరేళ్ల బాలుడి వినతిపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- బస్సు సౌకర్యం కోసం మంత్రిని కోరిన ఆరేళ్ల బాలుడు
- ఖమ్మం జిల్లాలో ప్రజా దర్బార్ సందర్భంగా ఈ ఘటన
- వారంలో బస్సు నడపాలని అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం
- సర్వే అవసరం లేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం

తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఒక ఆరేళ్ల బాలుడు సమర్పించిన వినతిపత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ అంశంపై తక్షణమే స్పందించిన తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వారం రోజుల్లోగా బస్సు సౌకర్యం కల్పిస్తామని ఆ చిన్నారికి హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఖమ్మం జిల్లా కల్లూరులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన 'ప్రజా దర్బార్'

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# బట్టకాల్చి మీదేస్తే ఊరుకునేది లేదు..

(మొదటి పేజీ తరువాయి)

అది బట్టకాల్చి మీదేస్తే తాను ఊరుకునే రకం కాదని, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని హరీశ్ రావు మాస్ వార్నింగ్ ఇచ్చారు.

**ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకే..**

గతంలో కూడా మంత్రి కొండా సురేఖ ఇలాగే నోటికొచ్చినట్లుగా మాట్లాడి ఇవాళ నాంపల్లి కోర్టు చుట్టూ తిరుగుతా ఉన్నారని హరీశ్ రావు అన్నారు. క్షుద్రపూజల ఆరోపణ అంశంలో ఇష్టం వచ్చిన మాట్లాడిన కాంగ్రెస్ నేతలపై క్రిమినల్ సూట్, పరువు నష్టం కేసును వేయబోతున్నానని.. ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చానని అన్నారు. మెయిల్ లీగల్ యాక్షన్‌కు ఇంకా 30 రోజుల టైమ్ ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పిదాలు, స్కాములను ఎత్తిచూపుతున్న నేపథ్యంలోనే రాజకీయంగా ఎదుర్కోలేక తనపై బురదజల్లేందుకు, డైవర్షన్ పాలిటిక్స్ కాంగ్రెస్ నేతలు పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో మైనింగ్ స్కామ్, నాదర్‌గుల్ భూముల వ్యవహారం, గురుకుల టెండర్ల అవినీతి బయటపెట్టామనే ఆక్రోశంలో ఇలా పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రైతాంగం నీళ్ల లేక అల్లాడుతుంటే.. దేవాదులలో 10 మోటార్లు ఉన్నా.. నేటికీ 4 మోటార్లు మాత్రమే నడుస్తున్నాయని ఆరోపించారు. ప్రజల హక్కులు, రైతాంగం, విద్యార్థుల పక్షాల తాను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటానని.. తగ్గేదేలేదని హరీశ్ రావు స్పష్టం చేశారు

# చర్యలు ఉన్నాయా... వదిలేస్తున్నారా..?


(మొదటి పేజీ తరువాయి)

ఒకవేళ ఏవైనా అక్రమాలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? సందేహాలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.అదే సమయంలో కార్యదర్శికి కొందరు అధికారులు అండగా నిలుస్తున్నారనే ప్రచారం కూడా గ్రామంలో కొనసాగుతోంది. అయితే ఈ ప్రచారానికి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ వెలువడలేదు. దీంతో వరంగల్ జిల్లా ఉన్నతాధికారులు స్వతంత్రంగా విచారణ చేపట్టి, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమా? లేక అవాస్తవ ప్రచారమా? అన్నది అధికారిక విచారణ ద్వారానే తేలాల్సి ఉంది. ఒకవేళ విచారణలో ఏవైనా అక్రమాలు బయటపడితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటారా? లేక ఈ వ్యవహారం కూడా ఇతర వివాదాల మాదిరిగానే మరుగున పడిపోతుందా? అన్నది ఇప్పుడు వరంగల్ జిల్లా ఆర్షనపల్లి గ్రామ ప్రజల్లో ప్రధాన చర్చగా మారింది.

## ఆరేళ్ల బాలుడి వినతిపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో ఈ ఆసక్తికర ఉదంతం చోటుచేసుకుంది. ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన ఓ ఆరేళ్ల బాలుడు తన తండ్రితో కలిసి ఈ కార్యక్రమానికి విచ్చేశాడు. తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని, వెంటనే బస్సును ఏర్పాటు చేయాలని కోరుతూ స్వహస్తాలతో రాసిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశాడు. ఆ చిన్నారి చొరవను, ధైర్యాన్ని చూసి ముచ్చటపడిన మంత్రి తక్షణమే స్పందించారు. అక్కడే ఉన్న టీజీఎస్ఆర్టీసీ అధికారులను పిలిచి, సదరు గ్రామానికి బస్సు సర్వీసును వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అయితే, నిబంధనల ప్రకారం ముందుగా సర్వే నిర్వహించాల్సి ఉంటుందని అధికారులు వివరించగా, మంత్రి అందుకు సమ్మతించలేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారం రోజుల్లోగా బస్సు ఏర్పాటు చేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ బస్సు రాకపోతే నేరుగా తనకు ఫోన్ చేయాలని ఆ బాలుడికి భరోసా ఇచ్చారు.



# వీసా నిబంధనలపై సీఎం రేవంత్ విజ్ఞప్తి.. సానుకూలంగా స్పందించిన అమెరికా

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని, అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే తెలంగాణ విద్యార్థుల కోసం వీసా స్లాట్ల సంఖ్యను పెంచాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో అమెరికా రాయబారి సెర్గియో గోర్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు.ప్రతి ఏటా అమెరికాలో ఉన్నత విద్య కోసం వెళ్లే తెలంగాణ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నందున, వారికి సకాలంలో వీసా అపాయింట్‌మెంట్లు లభించేలా దరఖాస్తు ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అక్కడ చదువుకుంటున్న విద్యార్థుల భద్రత, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే, హెచ్-1బీ నిబంధనల్లో ఏవైనా మార్పులు చేపట్టేటప్పుడు ఆ సమాచారాన్ని ముందుగా తెలియజేయాలని, తద్వారా అమెరికాలో పనిచేస్తున్న తెలంగాణ నిపుణుల ప్రయోజనాలను కాపాడవచ్చని ఆయన సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో వివరించారు. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), లైఫ్ సైన్సెస్, ఫార్మా, స్టార్టప్‌ల వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా కంపెనీలను ఆయన ఆహ్వానించారు. హైదరాబాద్‌లో తమ అంతర్జాతీయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా, అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు తెలంగాణలోని విద్యాసంస్థలతో కలిసి సంయుక్తంగా పరిశోధన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా ప్రోత్సహించాలని విన్నవించారు. సుమారు అరగంటకు పైగా సాగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తులపై రాయబారి సెర్గియో గోర్ సానుకూలంగా స్పందించారు. అమెరికాలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న భారతీయ భాషల్లో తెలుగు ఒకటిగా ఉందని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

# విద్యార్థులతో రాహుల్ గాంధీ సభకు అనుమతి రద్దు.. యూపీలో రాజకీయ దుమారం

(మొదటి పేజీ తరువాయి)

భారీ వర్షాలు, భద్రతా పరిస్థితులు, కోర్టు ఆదేశాల కారణంగానే అనుమతి వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించింది.అయితే ఇది బీజేపీ ప్రభుత్వ ఒత్తిడితో తీసుకున్న నిర్ణయమేనని కాంగ్రెస్ ఆరోపించింది. విద్యార్థులతో రాహుల్ గాంధీ మాట్లాడకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ విమర్శించారు. కోటా, డెహ్రాడూన్ తర్వాత ఇప్పుడు ప్రయాగ్‌రాజ్‌లోనూ ఇదే తరహా పరిస్థితి నెలకొందని అన్నారు. ఎలాంటి అడ్డంకులు వచ్చినా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ వ్యవహారంపై ప్రియాంక గాంధీ కూడా స్పందించారు. "ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదు" అని వ్యాఖ్యానించారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఇక్రా హసన్ కూడా ఈ నిర్ణయాన్ని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉందని, అలాంటి కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రభుత్వ బలహీనతకు నిదర్శనమని అన్నారు.

# రాహుల్ గాంధీకి కేంద్ర మంత్రి ఫోన్.. డీలిమిటేషన్ బిల్లుకు మద్దతివ్వాలని విన్నపం

- రాహుల్ గాంధీకి ఫోన్ చేసిన కిరణ్ రిజిజు
- డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు కోరిన కేంద్రం
- మహిళా రిజర్వేషన్ల అమలు కోసమే ప్రయత్నమన్న రిజిజు
- మిత్రపక్షాలతో చర్చించి నిర్ణయం చెబుతానన్న రాహుల్
- కాంగ్రెస్ వైఖరిలో మార్పు లేదన్న వేణుగోపాల్

మహిళా రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఫోన్ చేసి నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరినట్లు సమాచారం.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ఈ అంశంపై రాహుల్ గాంధీతో రిజిజు మాట్లాడటం ఇది మూడోసారి అని తెలుస్తోంది. బిల్లుకు ప్రతిపక్షం సహకరిస్తే మహిళా రిజర్వేషన్ల అమలు వేగవంతమవుతుందని ఆయన వివరించినట్లు సమాచారం. లేదంటే మహిళల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని కూడా రిజిజు చెప్పినట్లు తెలుస్తోంది.అయితే ఈ అంశంపై రాహుల్ గాంధీ ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వలేదని సమాచారం. ముందుగా కాంగ్రెస్ మిత్రపక్షాలు, ఇండియా కూటమి భాగస్వాములతో చర్చించి తర్వాత పార్టీ వైఖరిని వెల్లడిస్తామని రిజిజుకు చెప్పినట్లు తెలిసింది.అయితే డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని ఆ పార్టీ ఎంపీ కే.సి. వేణుగోపాల్ బుధవారం స్పష్టం చేశారు. గత పార్లమెంట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని చెప్పారు.బడ్జెట్ సమావేశాల సమయంలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందలేదు. మహిళా రిజర్వేషన్ల పేరుతో దేశ రాజకీయ, జనాభా సమీకరణాలను మార్చే ప్రయత్నం జరుగుతోందనే ఆందోళనతోనే బిల్లును వ్యతిరేకించినట్లు కాంగ్రెస్ గతంలో తెలిపింది. అయితే ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల పరిధిలోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే మద్దతు ఇస్తామని కాంగ్రెస్ ఇప్పటికే స్పష్టం చేసింది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం


# తెలంగాణ పోరాట యోధులను స్మరించుకున్న సీఎం రేవంత్ రెడ్డి!


**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 06**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి గద్దర్ ప్రాణం పోసిన మహనీయుడని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నిత్యం రగిలించిన అసామాన్య ప్రజాకవి అని కొనియాడారు. గద్దర్ వర్ధంతి నేప థ్యంలో ఆయన సేవ లను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. అదేవిధంగా ప్రత్యేక రాష్ట్రం కోసం జీవితాంతం శ్రమిం చిన మహోనియుడు ఉద్యమ చిరునామా సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ను తెలంగాణ సమాజం ఎప్పటికీ గౌరవంగా స్మరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, ప్రజా నౌక కవి, ఉద్యమకారుడు గద్దర్ వర్ధంతులను సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా నిర్వహించారు.గద్దర్‌తో పాటు... ప్రొఫెసర్ జయశంకర్ కు తనకున్న ఆత్మీ య అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పేద కుటుంబంలో జన్మించిన గద్దర్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించినప్పటికీ.. ఉన్నత ఉద్యోగాల కోసం ప్రయత్నించ కుండా.. సమాజం లోని పేద, బడుగు, బలహీనవర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ప్రతి మనిషికీ కూడు, గూడు దక్కాలనే మహోన్నత లక్ష్యంతో జీవితాంతం పాటనే ఆయుధంగా మార్చుకుని ప్రజల్లో చైతన్యం నింపారని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా తాను నమ్మిన సిద్ధాం తం కోసం చివరి వరకు అంకితభావం తో పనిచేశారని అన్నారు.తెలంగాణ ధ్యేయం గా



లక్ష్యంగా తన జీవితాన్ని అంకితం చేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలం గాణ ప్రాంతానికి జరిగిన అన్యాయా లను ప్రజలు ఎదు ర్కొంటున్న వివక్షను గణాంకాలతో సహా దేశానికి వివరించి ఉద్యమాన్ని ఆరు దశాబ్దాల పాటు సజీవంగా నిలిపిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ కి దక్కిందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన మహనీయులను సీఎం గుర్తుచేశారు. వాళ్ల జయంతి, వర్ధంతి, కార్యక్రమా లను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు.

# కరెంట్ సబ్ స్టేషన్ లో ఫీడర్ ప్రాబ్లమా లేక రాంగ్ ఎల్సి తీసుకున్నారా?









**మన దునియా, వాజేడు, ఆగస్ట్ 6**

వాజేడు మండల పరిధిలోని పేరూరు మద్రి మాకు వద్ద ఉదయం విద్యుత్ ప్రమాదం జరిగింది ధర్మవరం విద్యుత్ సబ్స్టేషన్లో పనిచేస్తున్న పెద్ద గంగారం గ్రామానికి చెందిన విద్యుత్ కార్మికుడు అట్టం రాజబాబు స్తంభంపై ఎక్కి వైర్లు సరి చేస్తుండగా అకస్మాత్తుగా కరెంటు వచ్చింది దీంతో అతని శరీరం కాళీ తీవ్ర గాయాలతో కింద పడిపోయాడు వెంటనే రోడ్డు పక్కన నుండి వెళ్లే బాటసారులు చూసి కరెంట్ సబ్ స్టేషన్ కి ఫోన్ చేసి ఎల్ సి తీసుకొని రాజబాబుని హాస్పటల్ కు తరలించారు పేరు ఆస్పటల్ లో ప్రాథమిక చికిత్స చేయగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తీసుకెళ్లినట్టు సమాచారం ఘటన గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది షట్ డౌన్ లేకుండానే పనిచేంచారా ? అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టారు షట్ డౌన్ చేసిన కరెంటు సప్లై అయిందా? ఏది ఏమైనా పై అధికారులు వచ్చే అంతసేపు సబ్స్టేషన్ పరిధిలో కరెంటు నిలిపివేయడం జరిగింది దాని దగ్గరికి వెళ్లి కూడా చూడాలన్న భయాందోళనలు ఉద్యోగులు ఉన్నారు

# కమ్మర్ పల్లి పోలీసుల సమర్థవంతమైన పనితీరు: గంటల వ్యవధిలోనే అదృశ్యమైన బాలుడి గుర్తింపు తల్లిదండ్రులకు అప్పగింత

**సంబంధిత పోలీసుల పనితీరుని చూసి అభినందించిన ప్రజలు**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

కమ్మర్పల్లి గ్రామానికి చెందిన టేకు కృష్ణ ప్రసాద్ 15 సం॥, తండ్రి: సతీష్ అనే బాలుడు గురువారం ఉదయం తన ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కంగారుపడిన తల్లిదండ్రులు కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం వెంటనే కమ్మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్. సతీష్ సమర్థవంతంగా స్పందించి , సిబ్బంది కానిస్టేబుల్ లు నరేష్ , దినేష్ మరియు హరీష్ లతో కలిసి వెంటనే విచారణ చేపట్టారు. సీసీటీవీ కెమెరాల దృశ్యాలను నిశితంగా పరిశీలించిన పోలీసులు , బాలుడి కదలికలను ట్రాక్ చేశారు.కేవలం గంటల వ్యవధిలోనే ఆ బాలుడు ఆర్మూర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్నట్లు గుర్తించి , క్షేమంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు.అనంతరం బాలుడిని ఆయన తల్లిదండ్రుల సమక్షంలో వారికి సురక్షితంగా అప్పగించారు.బాలుడు అదృశ్యమైన వెంటనే అత్యంత వేగంగా స్పందించి , గంటల వ్యవధిలోనే తమ బిడ్డను క్షేమంగా అప్పగించినందుకు బాలుడి తల్లిదండ్రులు కమ్మర్పల్లి ఎస్సై సిహెచ్. సతీష్ మరియు పోలీస్ సిబ్బందికి స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు , కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుత సమాజంలో సాంకేతిక పరిజ్ఞానము ఎంతో పుంజుకున్న సందర్భంగా సంబంధిత కమ్మర్పల్లి ఎస్సై సీసీటీవీ కెమెరాలను అన్ని ప్రాంతాలలో గమనించి స్థానికేతరుల సహాయ సహకారాలతో బాలుడిని తక్కువ సమయంలో వారి తల్లిదండ్రులకు అప్పగించినందుకు కమ్మర్పల్లి ఎస్సై సిహెచ్. సతీష్ ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అభినందిస్తూ మరింత ప్రజలకు చేరే విధంగా పోలీస్ సేవలు ప్రజలకు మరింత దగ్గర అయ్యే విధంగా చూడాలని ఆయన కోరారు..



# బాధ్యతలు స్వీకరించిన ఇన్‌ఛార్జి కలెక్టర్ భవేష్ మిశ్రా

- నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టం?గా భవేష్ మిశ్రా గురువారం
- బాధ్యతలు స్వీకరించారు.

**నిజామాబాద్ ప్రతినిధి :మన దునియా :**

నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా భవేష్ మిశ్రా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 10.45 గంటల సమయంలో కలెక్టరేట్‌కు చేరుకున్న ఆయనకు అధికారులు స్వాగతం పలికారు. శాఖల పనితీరుపై సమీక్ష కలెక్టరేట్‌కు చేరుకున్న భవేష్ మిశ్రా నేరుగా తన ఛాంబర్‌కు వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన అధికారులతో సమావేశమై వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. వివరాలు తెలుసుకున్నారు. మొదటిసారిగా జిల్లాకు వచ్చిన భవేష్ మిశ్రాకు అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్?వో గీత తదితరులు సాదరంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందజేశారు. జిల్లా కలెక్టర్? ఇలా త్రిపాఠి మూడు నెలల పాటు ప్రసూతి సెలవులో ఉన్నారు. ఇటీవలే ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఇన్?ఛార్జి కలెక్టర్? భవేశ్? మిశ్రా ఇలా త్రిపాఠికి భర్త కావడం విశేషం. ఆయన ప్రస్తుతం నిర్మల్? జిల్లాకు కలెక్టర్?గా విధులు నిర్వహిస్తున్నారు.



# చెరువుల్లోకి శుద్ధి జలాల కోసం హైడ్రా ప్రయత్నం

**వర్టికల్ ఫ్లో కన్స్ట్రక్టెడ్ వెట్‌ల్యాండ్ సాంకేతికతపై అధ్యయనం**

**బిట్స్ పిలానీ గోవా క్యాంపస్‌ను సందర్శించిన హైడ్రా కమిషనర్**

**మన దునియా,హైదరాబాద్, ఆగస్టు 06:**


నగరంలో హైడ్రా పునరుద్ధరిస్తున్న చెరువల్లోకి మంచి నీరు చేరేలా హైడ్రా కసరత్తు చేస్తోంది. మురుగునీరు చెరువులోకి చేరకుండా.. వర్షాలు పడినప్పుడు వరద నీరు చేరేలా ఇన్‌లెట్లను అభివృద్ధి చేసిన హైడ్రా.. తక్కువ ఖర్చుతో శుద్ధి చేసిన జలాలు చెరువుల్లోకి చేరేందుకు అనుసరించాల్సిన విధానాలపై అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలో బిట్స్ పిలానీ, కేకే బిర్లా గోవా క్యాంపస్ తక్కువ ఖర్చుతో రూపొందించిన --వర్టికల్ ఫ్లో కన్స్ట్రక్టెడ్ వెట్‌ల్యాండ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని హైడ్రా పరిశీలించింది. స్థిరమైన మురుగునీటి నిర్వహణ, పట్టణ సరస్సుల పునరుద్ధరణలో బిట్స్ పిలానీ గోవా క్యాంపస్ అహ్వానం మేరకు హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు గురువారం గోవాకు వెళ్లారు. ఇదే అంశంతో పాటు.. ఎస్‌బీఆర్ టెక్నాలజీ, ఎంబీఆర్ టెక్నాలజీ, వెట్‌ల్యాండ్ ట్రీట్‌మెంట్ కు సంబంధించిన పలు అంశాలపై క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన సాంకేతిక ప్రదర్శనను తిలకించారు. నగరంలో చెరువుల అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న విమోస్ టెక్నోక్రాఫ్ట్ అధినేత యూనస్ గారు కూడా హైడ్రా కమిషనర్ వెంట ఉన్నారు. క్యాంపస్‌లో టెక్నాలజీ ప్రదర్శనవరకే పరిమితమవ్వకుండా.. క్షేత్రస్థాయిలో ఈ సాంకేతిక పరిజ్ఞానంతో మురుగు నీటిని ఎలా శుద్ధి చేస్తున్నారు అనే అంశాన్ని పరిశీలించారు. తక్కువ విద్యుత్ వినియోగం, నిర్వహణ వ్యయం, దీర్ఘకాలిక సమర్థతను అధ్యయనం చేశారు. ప్రకృతి ఆధారిత నీటి శుద్ధి తీరును గమనించారు. ఈ సాంకేతికత నీటి నాణ్యతను మెరుగుపరచడంతో పాటు పర్యావరణ పునరుద్ధరణ మరియు జీవ వైవిధ్య పరిరక్షణకు సమర్థవంతంగా దోహదపడుతున్నట్లు అక్కడి ప్రొఫెసర్లు హైడ్రా కమిషనర్‌కు వివరించారు. ముందుగా పాతబస్తీలోని బమ్రుకున్ - ఉద్ - దౌలా చెరువులో ఈ వ్యవస్థను ఏర్పాటు చేసి పరిశీలించాలని నిర్ణయించినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు.



# జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న భారీ వరద

**మన దునియా,జోగులాంబ గద్వాల జిల్లా:ఆగస్టు 06**

గద్వాల:-జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి భారీ వరద కొనసాగుతోంది. వరద ఉధృతి పెరగడంతో ప్రాజెక్టు అధికారులు గురువారం ఉదయం 29 గేట్లను ఎత్తి కృష్ణానదిలో భారీగా నీటిని విడుదల చేస్తున్నారు.ప్రస్తుతం ప్రాజెక్టులోకి 2,42,645 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. ఇందులో అధిక భాగం నీటిని 29 గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే జూరాల జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుండగా, సాగునీటి కాలువలు, లిఫ్ట్ పథకాల ద్వారా కూడా అవసరమైన మేరకు నీటిని వదులుతున్నారు. మొత్తం 2,40,319 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు నుంచి దిగువకు విడుదల అవుతోంది.జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా, ప్రస్తుతం 317.48 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 7.608 టీఎంసీల నీరు నిల్వ ఉంది. అంటే ప్రాజెక్టు దాదాపు నిండే స్థితికి చేరుకుంది. భారీగా నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. నదిలోకి చేపల వేటకు వెళ్లరాదని, నది ఒడ్డున అనవసరంగా సంచరించవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నందున జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు





**మన దునియా, వాజేడు ,ఆగస్టు 6**

ఏటూరు నాగారం నందు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తేదీ.06.08.2026న చరిత్ర విభాగం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రేణుక అధ్యక్షత వహించి మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ అస్తిత్వం కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు అనంతరం చరిత్ర విభాగ అధిపతి సిహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమ ప్రస్తావనాన్ని 1969 నుంచి 2011 వరకు జయశంకర్ సార్ తుది శ్వాస విడిచే వరకు చేసిన ఉద్యమ కృషిని విద్యార్థులకు వివరించారు జయశంకర్ సార్ రచన వోడవని ప్రాధాన్యతను మరియు దానిలో పేర్కొన్న ప్రముఖ అంశాలను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు అనంతరం నందిని సిద్ధారెడ్డి తెలంగాణ అమరుల పై రాసిన పాటలోని రెండు శరణాలు వినిపించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ డి నవీన్, డాక్టర్ పి జ్యోతి, కనీస్ ఫాతిమా ,సంపత్, జీవవేణి, రమేష్ ,శ్రీధర్, రాజశేఖర్, భావన ,భారతి, భాస్కర్, శ్రీకాంత్ ,మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఏ కష్టం వచ్చిందో తెలియదు కానీ... నిండు నూరేళ్లు బ్రతకాల్సిన జీవితాన్ని... నిమిషంలో హాస్టల్ లో బలవన్మరణం కి పాల్పడ్డ నీట్ విద్యార్థిని

**మన దునియా,కృష్ణ జిల్లా: ఆగస్టు 06**





కానూరులోని ఓ కళాశాలలో నీట్ శిక్షణ పొందుతున్న హైదరాబాద్‌లోని బేగంపేటకు చెందిన కంతేటి వైష్ణవి (19) చెందిన ఓ విద్యార్థిని కళాశాల వసతిగృహంలో ఆత్మహత్యకు పాల్పడిందిఇటీవల రెండు రోజుల పాటు ఇంటికి వెళ్లి తిరిగి హాస్టల్‌కు వచ్చిన వైష్ణవి.. కుటుంబానికి దూరంగా ఉండటం తన వల్ల కావడం లేదని, ఇంత దూరంలో ఉండి చదవడం కష్టంగా ఉందని పలుమార్లు తల్లిదండ్రులకు ఫోన్‌లో తన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే ఆమె భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు ధైర్యం చెబుతూ చదువుపై దృష్టి పెట్టాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ నెల 4వ తేదీన ఆరోగ్యం బాగోలేదని చెప్పి వైష్ణవి తరగతులకు హాజరుకాకుండా హాస్టల్ గదిలోనే ఉండిపోయింది. రాత్రి సమయంలో గదిలో ఉన్న ఇతర విద్యార్థినులు తిరిగి వచ్చి తలుపు తట్టినా స్పందన లేకపోవడంతో కళాశాల సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది కిటికీ నుంచి పరిశీలించగా వైష్ణవి ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించింది. వెంటనే తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని మృతి వార్త అందుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన కానూరుకు చేరుకున్నారు. చదువు కోసం పంపించిన కుమార్తె విగతజీవిగా కనిపించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. వైష్ణవి మృతికి గల కారణాలు ఏమిటనే అంశంపై విచారణ కొనసాగుతోంది.

## దేవి తాండాకు 5 లక్షల అభివృద్ధి పనుల ప్రొసీడింగ్స్ అందజేత

### ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉత్తర్వు పత్రం అందుకున్న గ్రామస్థులు

**నిజామాబాద్ ప్రతినిధి మన దునియా:**



గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఇందల్వాయి మండల దేవి తాండా గ్రామం జగదాంబ మాత ఆలయ ప్రాంగణంలో కల్యాణ మండల షెడ్ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేశారు. అందుకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాన్ని ఎమ్మెల్యే స్థానిక సర్పంచ్ గణేష్ తో పాటు వారి గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్, తాండా పెద్దలు కైలాష్ , వసంత్ రావు, లక్ష్మణ్, చంద్రు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలే తెలంగాణకు ఆదర్శం

**షాద్ నగర్ బిఆర్ఎస్ నేత, మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్**

**షాద్‌నగర్‌లో ఘనంగా తొలి జయంతి వేడుకలు..**

**వై రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో నివాళి**

**మన దునియా,షాద్‌నగర్:ఆగస్టు 06**



ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన గొప్ప ప్రజానాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి తొలి జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. షాద్‌నగర్ బీఆర్ఎస్ సీనియర్ నేత, కేశంపేట మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వై రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి సాధారణ రైతు కుటుంబం నుంచి ఎదిగి ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ ప్రారంభ దశ నుంచే కేసీఆర్ నాయకత్వాన్ని విశ్వసించి గులాబీ పార్టీలో చేరి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని తెలిపారు. ఉద్యమ సమయంలో ప్రజలను చైతన్యపరుస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అవిశ్రాంతంగా శ్రమించారని గుర్తుచేశారు. 2001లో నల్లబెల్లి జడ్పీటీసీగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన పెద్ది సుదర్శన్ రెడ్డి, అనంతరం తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా సమర్థవంతంగా సేవలందించారని, 2018లో నర్సంపేట ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచి రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన సరళ జీవనం, ప్రజలతో మమేకమయ్యే స్వభావం, సేవా దృక్పథం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలను ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని, ప్రజాసేవనే పరమావధిగా భావించి పనిచేయాలని వై రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి, పార్టీ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గౌస్ జానీ, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, జూపల్లి శంకర్, యుగంధర్, కానుగు అంతయ్య, శ్రీనివాస్ గౌడ్, నంద కిషోర్, చిన్న యాదగిరి, సర్పంచ్ జెట్ట కుమార్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ పట్వారీ, నాయకులు నక్కల వెంకటేష్, బిక్షపతి, భాను శర్మ, నందిగామ శ్రీనివాస్, ప్రవీణ్, ప్రేమ్ కుమార్ గౌడ్, నవీన్, విష్ణు, రవీందర్, ఇర్ఫాన్, దొడ్డి రవీందర్, శేఖర్, రాఘవేందర్, గుండు అశోక్, కంది రాఘవేందర్, పవన్ సింగ్, పాండు, రామకృష్ణ రెడ్డి, వినోద్, చీపిరి సాయి, సిద్దు యాదవ్, వెంకటేష్, అభిలాష్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, సంజు నాయక్, శ్రీకాంత్, ప్రవీణ్, రఘు, నవీన్ గౌడ్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు..

# చట్టపరమైన విజ్ఞానం పాఠశాల నుండే మొదలు కావాలి

**ఇంచార్జీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరీష**

**నిజామాబాద్ జిల్లా,మన దునియా ప్రతినిధి:**



పిల్లల పట్ల చెడు దృక్పథం కలిగి ఉన్న, చెడు పనులు చేసినవారు చట్టం ముందు తలవాల్చక తప్పదని, చట్టపరమైన విజ్ఞానం బడి నుండే మొదలు కావాలని ఇంచార్జీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరీష తెలిపారు. జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ నల్సా ఆదేశాల మేరకు నల్సా రూపకల్పన చేసిన పిల్లల కోసం స్నేహపూర్వక న్యాయసేవలు -పథకం 2024 లో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతున్నదని ఇంచార్జీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు సముదాయంలోని న్యాయసేవ సదన్ లో నిర్వహించిన సదస్సును ఆమె సహచర అదనపు జిల్లాజడ్జిలు సుగాలి నారాయణ, ధారావత్ దుర్గా, ప్రసాద్, క్షత్రి ఉషా కిరణ్, అదనపు జిల్లా కలెక్టర్ వి. భుజంగ రావు, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంఠ రావు, న్యాయసేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సాయి సుధ, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (సిసిఎస్ ) శ్రీశైలం లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. తల్లితండ్రులకు చెప్పని విషయాలు ఉపాధ్యాయులకు చెబుతారని చెప్పిన విషయాలను విశ్లేశించుకుని మంచిచెడును తెలియజేయాలని అన్నారు. పద్దెనిమిది సంవత్సరాల పిల్లలపై లైంగిక దాడులను అరికట్టడానికి అమలులో ఉన్న పోక్సో చట్టం మగ ఆడ పిల్లలకు ఇద్దరికి వర్తిస్తుందని తెలిపారు. కొన్ని సందర్భాలలో మగ పిల్లలు లైంగిక దాడికి గురయ్యే ప్రమాదం ఉన్నదని అన్నారు. 'కాదేది కవిత కు అనర్హం" అన్నట్లు పిల్లలపై లైంగిక దాడులు ఎవరు చేసిన ఆఖరికీ స్వంత బంధువులు చేసిన పోక్సో చట్టం వర్తిస్తుందని జడ్జి హరీష తెలిపారు. పాఠశాలలలో విద్యార్థులకు లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం -2012 షార్ట్ కట్ లో పోక్సో చట్టం గూర్చి అవగాహన కల్పించాలని కోరారు. చిన్న ఆరోపణ వచ్చిన బాలికలను బడికి దూరం చేస్తారని ఆ విదంగా చేయడం వారి విద్యా హక్కును కాలరాచివేయడమేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల హక్కులు, రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని బయపడాల్సిన పని లేదని ఆమె పేర్కొన్నారు. 'బేటీ బచావో,

**బేటి పడావో "అనే నినాదంను నిజం చేస్తూ ముందడుగులు**

వేయాలని, చట్టాలు చుట్టాలై మనతో కలిసి నడుస్తాయని సెషన్స్ జడ్జి హరీష అన్నారు. నిజామాబాద్ అదనపు జిల్లా కలెక్టర్ వి. భుజంగ రావు ప్రసంగిస్తు ఉన్నతమైన కార్యక్రమం తీసుకున్న జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ నల్సా విద్యార్థులకు మొగ్గలోనే ఎంతో న్యాయ విజ్ఞానాన్ని అందజేస్తోందని అన్నారు. బాలబాలికలకు సమాన హక్కులు ఉన్నాయని చట్టం ముందు అందరు సమానమేనని న్యాయ సూత్రాన్ని తెలియజేయడం అసమానతల తగ్గుదలకి కారణం కాగలుగుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పిల్లలకు దక్కాల్సిన హక్కులు వారికి దక్కనివ్వాలని అన్నారు. పిల్లల ఎదుగుదలకు పాఠశాల ఉత్తమ వనరు అని తెలుపుతు వంద శాతం పిల్లలను పాఠశాల వైపు మల్లించాలని విషయాలు తెలిపారు. డ్రగ్స్ అనేది ఒక పెద్ద సమస్యగా మారిందని దానికి దూరంగా విద్యార్థులు ఉండే విదంగా ఉపాధ్యాయలోకం కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులుగా నిలవాలని అదనపు జిల్లాజడ్జిలు సుగాలి నారాయణ, దారావత్ దుర్గా ప్రసాద్, క్షత్రి ఉషా కిరణ్ లు అన్నారు. చట్టాల గూర్చి ఉపాధ్యాయులు తెలుసుకుంటే వాటి విలువను విద్యార్థులకు తెలియజేసిన వారు కాగలరని వారు తెలిపారు. జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల గురువులుగా గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉంటుందని న్యాయసేవ సంస్థలో విన్న చట్టపరమైన విద్యార్థులకే తెలియజేయాలని అన్నారు. న్యాయసేవ అధికార సంస్థ, రాష్ట్ర విద్య శాఖ మధ్య న్యాయ విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలనే అవగాహన ఒప్పందం కుదిరిందని తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నీలకంఠ రావు విద్యార్థుల విద్యభద్రతలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నట్లు సమాజంలో వారి భద్రత పౌర సమాజమే చూడాలని అన్నారు. నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (సిసిఎస్) శ్రీశైలం మాట్లాడుతూ పిల్లల భద్రతకు పోలీసు శాఖ పెద్దపీఠ వేస్తున్నదని అన్నారు. పిల్లలపై జరిగిన నేరాలలో నేర విచారణలో అజాగ్రతకు వీలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమానికి సమన్వయ కర్తగా న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సాయి సుధ వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జిలు పాముజుల శ్రీనివాస్ రావు, వడ్డి హరి కుమార్, కీర్తి రాజ్, న్యాయసేవ సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్, జిల్లా ముఖ్య పరిపాలన అధికారి గోవింద్ రావు, న్యాయవాదులు మాణిక్ రాజు, ఆశ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన ప్రమాదం అస్వస్థకు గురైన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు

**మన దునియా, వాజేడు, ఆగస్టు 6**

బద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హైదరాబాద్ వెళుతున్న క్రమంలో పతంగి టోల్గేట్ సమీపంలో వేగంగా దూసుకు వచ్చిన లారీ టోల్గేట్ వద్ద ఆగి ఉన్న ఎమ్మెల్యే వెంకట్రావు కారుని ఢీకొట్టడం జరిగింది తప్పిన ప్రమాదంలో ఎమ్మెల్యే వెంకట్రావు గారికి సురక్షితంగా బయటపడినప్పటికీ ఒక్కసారిగా లారీ ఢీకొట్టడంతో కొంత అస్వస్థకు గురైనట్లు తెలుస్తోంది కాగా ఈ ప్రమాదంలో ఎమ్మెల్యే సురక్షితంగా బయటపడ్డట్లు తెలుస్తుంది ఈ ప్రమాదంలో ఎమ్మెల్యే కారు ఒక పక్క దెబ్బతిన్నట్లు సమాచారం పెను ప్రమాదం తప్పడం వలన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# 100 కిలోమీటర్ల ప్రయాణానికి మూడు గంటలు?

# ప్రజల ఆవేదనకు స్పందించిన మంత్రి తుమ్మల







**మన దునియా, వాజేడు ,ఆగస్టు 6**

వారం రోజుల్లో పనులు ప్రారంభించక పోతే కాంట్రాక్టర్ ను మార్చాలని భద్రాచలం నుండి వాజేడు వరకు అద్వానంగా మారినా రహదారి తక్షణమే మోక్షం కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని కోరారు బుధవారం ఈ మార్గంలో ప్రయాణించిన సందర్భంగా రహదారి దుస్థితిని చూసిన స్థానికులు మంత్రిని అడ్డుకొని తమ సమస్యలను వివరించారు గతంలో మీరు ఆర్ అండ్ బి రోడ్డు మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారి నిర్మాణం జరిగిందని అనంతరం ఇప్పటివరకు ఎలాంటి మరమత్తులు అభివృద్ధి పనులు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు కేవలం 100 కిలోమీటర్ల ప్రయాణానికి మూడు గంటలు సమయం పడుతుందని ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తెలిపారు ప్రజల సమస్యలను విన్న వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్ర ప్రదేశ్ ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి సంబంధిత అధికారులకు తెలంగాణ ఆర్ అండ్ బి ఉన్న తాధికారులకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు రహదారి మరమతులు అభివృద్ధి పనులను అత్యవసరంగా ప్రారంభించి ప్రజల కష్టాలకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు వారం రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తుమ్మల స్థానికులకు హామీ ఇవ్వడంతో వారు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రహదారి అభివృద్ధి పనులకు ఇప్పటికే పరిపాలన అనుమతులు లభించినప్పటికీ కాంట్రాక్టర్ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం ఆందోళనకరమని మంత్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు వారం రోజుల్లోగా పనులు ప్రారంభం కాకపోతే ప్రస్తుత కాంట్రాక్టర్ ను తొలగించి కొత్త టెండర్ పిలిచి పనులు వేగవంతం చేయాలని కోరారు దీనిపై మంత్రి జనార్దన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు భద్రాచలం వాజేడు రహదారి అభివృద్ధి పనులు మొత్తం మూడు ప్యాకేజీలుగా చేపట్టామన్నారు భద్రాచలం నుంచి ఎటపాక వరకు ఆంధ్రప్రదేశ్ పరిధిలోని 7.8 కిలోమీటర్ల రహదారిని రూ.3.70 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు ఎట్టపాక నుంచి చర్ల మండలంలోని సుబ్బంపేట వరకు 56.8 కిలోమీటర్ల మేర భద్రాది డివిజన్ పరిధిలో రూ. 67.58 కోట్లతో పనులు చేపట్టనున్నారు సుబ్బంపేట నుంచి వాజేడు వరకు ములుగు డివిజన్ పరిధిలోని 48 కిలోమీటర్ల రహదారిని రూ. 44 కోట్లతో నిర్మించనున్నారు మొత్తం 112.6 కోట్ల వ్యాయామంతో ఈ రహదారి అభివృద్ధి కానుంది ఈ పనులను ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజనీరింగ్ శ్రీనివాసరెడ్డి తెలంగాణ చీఫ్ ఇంజనీరింగ్ బివి రావు పర్యవేక్షించుండగా భద్రాచలం ములుగు ఈ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించ ఉన్నారు ముఖ్యంగా భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులు రహదారి దుస్థితి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున పనులు యుద్ధప్రాతికన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల అధికారులను కోరారు

# చెరువు కట్ట తెగిన ఘటన స్థలాన్ని పరిశీలించిన సీపీ సాయి చైతన్య







**నిజామాబాద్ జిల్లా,మన దునియా ప్రతినిధి :**

అనంతరం పోలీసులు అప్రమత్తమై స్థానిక అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు సంచరించకుండా హెచ్చరికలు జారీ చేయాలని, అవసరమైన చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసు పికెట్లను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు చెరువులు, వాగులు, కాలువలు, వరద ప్రవాహ ప్రాంతాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలను నీటి వనరుల వద్దకు పంపవద్దని కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సీఐ బిక్షపతి, సిరికొండ ఎస్ఐ జె.రామకృష్ణ, ధర్పల్లి ఎస్ఐ జి. సందీప్, గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్ తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

సిరికొండ,

పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ గ్రామ శివారులో చెరువు కట్ట తెగిన ఘటనపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో కొండాపూర్ గ్రామ శివారులోని చెరువు కట్టకు భారీగా గండి పడటంతో కట్ట తెగిపోయి, చెరువులోని నీరు పూర్తిగా బయటకు వెళ్లిపోయింది. ఈ ఘటనతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సంఘటన స్థలానికి చేరుకుని చెరువు కట్ట పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. చెరువు కట్ట తెగిపోవడానికి గల కారణాలు, నీటి ప్రవాహం దిశ, జరిగిన నష్టం, సమీప గ్రామాలపై ప్రభావం, ప్రజల భద్రత కోసం చేపడుతున్న చర్యలపై సంబంధిత అధికారులను



అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఘటన సీపీఅనంతరం పోలీసులు అప్రమత్తమై స్థానిక అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు సంచరించకుండా హెచ్చరికలు జారీ చేయాలని, అవసరమైన చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసు పికెట్లను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు చెరువులు, వాగులు, కాలువలు, వరద ప్రవాహ ప్రాంతాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలను నీటి వనరుల వద్దకు పంపవద్దని కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సీఐ బిక్షపతి, సిరికొండ ఎస్ఐ జె.రామకృష్ణ, ధర్పల్లి ఎస్ఐ జి. సందీప్, గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్ తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాస్‌బుక్‌లో పేరు మార్పుకు రూ.5 వేల లంచం..

**ఏసీబీ వలలో చిక్కిన జీపీఓ!**

**మన దునియా,జగిత్యాల జిల్లా మెట్‌పల్లి,ఆత్మకూరు:ఆగస్టు 06**



పాస్‌బుక్‌లో తప్పుగా నమోదైన పేరును సరిచేసేందుకు రూ.5 వేల లంచం డిమాండ్ చేసిన గ్రామ పరిపాలన అధికారి (జీపీఓ) ఏసీబీకి చిక్కాడు. అధికారుల కథనం ప్రకారం.. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం ఆత్మకూరు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామ పరిపాలన అధికారి (జీపీఓ) రాజేష్, అదే గ్రామానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తి నుంచి రూ.5 వేల లంచం డిమాండ్ చేశాడు. పాస్‌బుక్‌లో తప్పుగా నమోదైన పేరును సరిచేసి ఇవ్వాలంటే ఈ మొత్తం ఇవ్వాలని కోరినట్లు సమాచారం. దీంతో బాధితుడు మల్లేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్నారు. నిర్ణీత ప్రదేశంలో రాజేష్ రూ.5 వేల లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి తెలిపారు. అలాగే, ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేసినా లేదా స్వీకరించినా వెంటనే 1064 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

## కొండాపూర్ ఊర చెరువు కట్టను పరిశీలించిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**ఎగువన కురిసిన వర్షాలకు తెగిపోయిన ఊర చెరువు కట్ట**
**ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే**
**కల్వర్టు మరమ్మతులకు అధికారులకు ఆదేశాలు**
**చరవాణిలో ఇంచార్జి కలెక్టర్ తో మాట్లాడిన ఎమ్మెల్యే**
**కల్వర్టులను సత్వరమే మరమ్మతులు చేపట్టనున్నట్లు వెల్లడి**
**నష్టపోయిన పంట పొలాల రైతులకు ఆదుకుంటాం**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

ఎగువన కురిసిన భారీ వర్షాల కారణంగా సిరికొండ మండలం కొండాపూర్ ఊర చెరువు కట్ట తెగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా..భూపతి రెడ్డి గురువారం కొండాపూర్ చెరువు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత కొండాపూర్– సిరికొండ మధ్య గల కల్వర్టును పరిశీలించారు. అనంతరం కొండాపూర్ ఊర చెరువు కట్ట పై కలియతిరుగుతూ.. ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం తూంపల్లి–కొండాపూర్ మధ్య గల దెబ్బతిన్న కల్వర్టు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. కొండాపూర్ ఊర చెరువు శిఖం భూములు కబ్జాకు గురి కావడం కారణంగానే కట్ట తెగిపోవడంతో కారణమైందన్నారు. తొలుత దెబ్బతిన్న కల్వర్టులను సాధ్యమైనంత త్వరితగతిన మర్మమతులు చేపట్టాలని సంబంధింత ఇరిగేషన్ అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. అటు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ తో స్వయంగా చరవాణిలో మాట్లాడి.. ప్రస్తుత పరిస్థితులను వివరించారు. పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు.కబ్జాకు గురైన చెరువు శిఖం భూములను సర్వే చేపట్టి మార్కింగ్ చేయాలని రెవెన్యూ , ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.కబ్జాలో ఎవరు ఉన్న ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.చెరువు కట్ట తెగిపోవడంతో ప్రభావిత ప్రాంతాల్లోని పంట పొలాలు దెబ్బతిన్నాయని పేర్కొన్న ఎమ్మెల్యే .. బాధిత రైతులకు ఆదుకుంటామని వెల్లడించారు. జరిగిన నష్టాన్ని అధికారులతో సర్వే నిర్వహించి నివేదికను ప్రభుత్వానికి సమర్పించి పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్ల ఎర్రన్న, ఉమ్మాజి నరేష్, బాకరం రవి, మునిపల్లి సాయి రెడ్డి, చందర్ నాయక్, కొండాపూర్ సర్పంచ్ జీవన్, ఆయా గ్రామాల సర్పంచ్లు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం


## సెర్వైకల్ నొప్పితో బాధపడుతున్నారా?



ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. మెడలో బిగుసుకుపోవడం, భుజాలలో ఒత్తిడి, తలనొప్పి, వీపు నొప్పి వంటివి సెర్వైకల్ లక్షణాలుగా ఉండవచ్చు. సెర్వైకల్ నొప్పిని తగ్గించడానికి మీరు కొన్ని వ్యాయామాల సహాయం తీసుకోవచ్చు. ఈ వ్యాయామం మెడ బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కండరాలను సడలిస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి నిటారుగా కూర్చోండి లేదా నిలబడండి. ఆ తర్వాత మెడను నెమ్మదిగా ముందుకు వంచండి. ఆపై వెనుకకు వంచండి. ఈ ప్రక్రియను 5 నుండి 10 సార్లు చేయండి. దీని వల్ల సెర్వైకల్ నొప్పి తగ్గవచ్చు. ఇది మెడ సౌలభ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి తలను నెమ్మదిగా కుడి వైపుకు తిప్పండి. కొన్ని సెకన్ల పాటు ఆపండి. ఆ తర్వాత తలను ఎడమ వైపుకు తిప్పండి. రెండు దిశలలో ఒక్కొక్కటి 5 సార్లు చేయండి. ఇది మెడ పక్కని కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. తలను నెమ్మదిగా కుడి వైపుకు వంచండి (చెవిని భుజం వైపు తీసుకురండి). 10 సెకన్ల పాటు ఆపండి. ఆపై ఎడమ వైపుకు పునరావృతం చేయండి. ఈ ప్రక్రియను 3-4 సార్లు చేయండి. ఈ భంగిమ మీ మెడ స్థానాన్ని మెరుగుపరుస్తుంది. సెర్వైకల్ నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని చేయడానికి మీ వీపు, మెడను నిటారుగా ఉంచండి. ఆపై గడ్డాన్ని మెడ వైపు నెమ్మదిగా లోపలికి లాగండి. 5 సెకన్ల పాటు ఆపి, ఆ తర్వాత సాధారణ స్థితికి తిరిగి వెళ్లండి. దీన్ని 10 సార్లు పునరావృతం చేయండి.

## బీపీతో ఇబ్బందిపడుతున్నారా?

రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422ఎస్త్ర పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు. అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.



# యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు..

**లోక్‌సభలో కీలక బిల్లుకు ఆమోదం**

**ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రోత్సాహం..**

**విదేశీ పెట్టుబడులకు ఆకర్షణ..**

**మన దునియా,న్యూఢిల్లీ:ఆగస్టు 06**

దేశంలోకి విదేశీ పెట్టుబడులను భారీగా ఆకర్షించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'టాక్సేషన్ అండ్ అదర్ లాస్ (సవరణ) బిల్లు - 2026'కు గురువారం లోక్‌సభ ఆమోదం తెలిపింది.ఎలాంటి చర్చ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది. ఈ బిల్లు విదేశీ మదుపరులకు అనుకూలంగా ఉండటంతో పాటు, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలకు సంబంధించి సామాన్య పౌరులపైనా ప్రభావం చూపనున్నట్లు తెలుస్తోంది.




**యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు..**

ప్రస్తుతం యూపీఐ, రూపే కార్డుల ద్వారా చేసే చెల్లింపులపై బ్యాంకులు వ్యాపారుల నుంచి ఎలాంటి ఎండీఆర్ (మర్చంట్ డిస్కౌంట్ రేట్) వసూలు చేయడం లేదు. 2020 నుంచి ఉన్న ఈ నిబంధనను తాజా బిల్లు తొలగించింది. తద్వారా భవిష్యత్తులో యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించేందుకు బ్యాంకులకు మార్గం సుగమమైంది. అయితే, ఈ ఛార్జీలు తక్షణమే అమలు కావు. ఒకవేళ అమలు చేసినా.. కేవలం భారీ లావాదేవీలు చేసే పెద్ద వ్యాపారులపైనే ఈ భారం పడే అవకాశం ఉందని సమాచారం. కూరగాయలు, టీ విక్రయించే చిరు వ్యాపారులపై దీని ప్రభావం ఉండదని జాతీయ మీడియా కథనాల సమాచారం

**విదేశీ పెట్టుబడులకు ఆకర్షణ..**

విదేశాల్లో ఉండే ఫండ్ మేనేజర్లు ఎలాంటి పన్ను భయాలు లేకుండా భారత్‌కు తరలివచ్చేలా నిబంధనలను సులభతరం చేశారు. దీనివల్ల దేశీయ మార్కెట్లలోకి విదేశీ నిధులు రావడం పెరిగి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ లలో మదుపు చేసే సామాన్యులకు గుడ్‌న్యూస్. వీరికి వచ్చే డివిడెండ్లపై కొత్త పన్ను విధానంలోనూ ఎలాంటి పన్ను ఉండదు.

**ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రోత్సాహం..**

మొబైల్స్, లాప్‌టాప్‌లు తయారు చేసే భారతీయ ఫ్యాక్టరీలకు యంత్రాలను సరఫరా చేసే విదేశీ కంపెనీలకు పన్ను మినహాయింపును మరో పదేళ్ల పాటు పొడిగించారు. అలాగే విదేశీ వజ్రాల వ్యాపారులు, డేటా సెంటర్లను నిర్వహించే క్లౌడ్ కంపెనీలకు కూడా పన్ను రాయితీలు ప్రకటించారు. కాగా, ఈ బిల్లు ద్వారా కేవలం స్వల్పకాలిక ఉపశమనం మాత్రమే కాకుండా, దీర్ఘకాలికంగా గ్లోబల్ క్యాపిటల్‌ను, వ్యాపారాలను భారత్‌కు ఆకర్షించాలనే ప్రభుత్వ విధానం స్పష్టమవుతోందని 'గ్రాంట్ థార్న్టన్ భారత్' ప్రతినిధి రిచా సాహ్నీ విశ్లేషించారు. సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం, విదేశీ మదుపరులకు దీర్ఘకాలిక పన్ను భరోసా ఇవ్వడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే

శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.



# ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మద్యమద్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# భారత మహిళల దక్షిణాఫ్రికా పర్యటనలో మార్పులు.. కొత్తగా టీ20 సిరీస్ ఖరారు

**భారత మహిళల జట్టు దక్షిణాఫ్రికా పర్యటనలో మార్పులు**

**టూర్‌కు కొత్తగా మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను జోడింపు**

**2027 ఛాంపియన్స్ ట్రోఫీ సన్నద్ధతలో భాగంగా ఈ నిర్ణయం**

**డిసెంబర్ 9 నుంచి 30 వరకు టెస్ట్, వన్డే, టీ20 సిరీస్‌లు**

**గత పర్యటనలో ఓటమికి బదులు తీర్చుకునే అవకాశం**



భారత మహిళల క్రికెట్ జట్టు డిసెంబర్ 2026లో చేపట్టనున్న దక్షిణాఫ్రికా పర్యటనకు సంబంధించి కీలకమైన మార్పు చోటుచేసుకుంది. ముందుగా ఖరారైన షెడ్యూల్‌కు అదనంగా మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను జోడించినట్లు క్రికెట్ సౌతాఫ్రికా (సీఎస్ఏ) అధికారికంగా ప్రకటించింది. 2027 ఫిబ్రవరిలో శ్రీలంక వేదికగా జరగనున్న తొలి ఐసీసీ ఉమెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి జట్లను సన్నద్ధం చేసే లక్ష్యంతో ఈ టీ20 సిరీస్‌ను చేర్చినట్లు సీఎస్ఏ స్పష్టం చేసింది. ఈ పర్యటన డిసెంబర్ 9 నుంచి 30 వరకు జరగనుంది. ఈ మార్పుతో, పర్యటన చివర్లో టీ20 సిరీస్ నిర్వహించనున్నారు. డిసెంబర్ 26న బెనోనిలోని విల్లోమూర్ పార్క్‌లో పండుగ వాతావరణంలో 'బాక్సింగ్ డే' టీ20 మ్యాచ్ జరగనుంది. మిగిలిన రెండు టీ20 మ్యాచ్‌లు డిసెంబర్ 29, 30 తేదీలలో పోచెఫ్‌స్ట్రూమ్‌లోని ఎన్‌డబ్ల్యూసీ ఓవల్‌లో జరుగుతాయి. ఈ పర్యటన తొలుత డిసెంబర్ 9 నుంచి 12 వరకు గెబెర్హాలోని సెయింట్ జార్జ్ పార్క్‌లో ఏకైక టెస్టు మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. ఈ టెస్టు అనంతరం ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. ఈ వన్డేలు ఐసీసీ ఉమెన్స్ ఛాంపియన్‌షిప్ (×ఔజ)లో భాగం. డిసెంబర్ 16 నుంచి 22 వరకు పార్ల్, కేప్ టౌన్, బ్లూమ్‌ఫోంటెయిన్ నగరాలు ఈ వన్డే మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తాయి. ఈ సవరించిన షెడ్యూల్‌పై క్రికెట్ సౌతాఫ్రికా సీఈఓ ఫోలెట్సీ మొసెకీ హర్షం వ్యక్తం చేశారు. "భారత పర్యటనకు టీ20 సిరీస్‌ను జోడించడం సంతోషంగా ఉంది. పండుగ సీజన్‌లో జరిగే ఈ మ్యాచ్‌లు, వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీకి మా ప్రోటీస్ మహిళల జట్టు సన్నద్ధతకు ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రపంచ క్రికెట్‌లో భారత్ అత్యంత బలమైన జట్లలో ఒకటి. అలాంటి జట్టుతో మూడు ఫార్మాట్లలో తలపడటం మాకు విలువైన అనుభవాన్ని ఇస్తుంది," అని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో టీ20 ప్రపంచకప్ సన్నాహాల్లో భాగంగా భారత మహిళల జట్టు దక్షిణాఫ్రికాలో ఐదు టీ20ల సిరీస్‌లో పాల్గొంది. అయితే, ఆ సిరీస్‌ను 1-4 తేడాతో కోల్పోయింది. ఇప్పుడు ఈ కొత్త సిరీస్‌తో ఆ ఓటమికి బదులు తీర్చుకునే అవకాశం భారత జట్టుకు లభించింది.

సవరించిన పూర్తి షెడ్యూల్:

ఏకైక టెస్టు: డిసెంబర్ 9 - 12: గెబెర్హా (స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10 గంటలకు)

వన్డే సిరీస్:

1వ వన్డే: డిసెంబర్ 16, పార్ల్ (ఉదయం 10 గంటలకు)

2వ వన్డే: డిసెంబర్ 19, కేప్ టౌన్ (మధ్యాహ్నం 2 గంటలకు)

3వ వన్డే: డిసెంబర్ 22, బ్లూమ్‌ఫోంటెయిన్ (మధ్యాహ్నం 2 గంటలకు)

టీ20 సిరీస్:

1వ టీ20: డిసెంబర్ 26, బెనోని (సాయంత్రం 6 గంటలకు)

2వ టీ20: డిసెంబర్ 29, పోచెఫ్‌స్ట్రూమ్ (సాయంత్రం 6 గంటలకు)

3వ టీ20: డిసెంబర్ 30, పోచెఫ్‌స్ట్రూమ్ (సాయంత్రం 6 గంటలకు)

# మ్యాచ్ జరుగుతుండగా పిడుగుపాటుకు ఫుట్‌బాల్ ఆటగాడి మృతి..

**థాయ్‌లాండ్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్ సందర్భంగా విషాదం**

**పిడుగుపాటుకు గురై 24 ఏళ్ల ఆటగాడు సోఫ్వాన్ అవే మృతి**

**ఈ ఘటనలో మరో 12 మంది ఆటగాళ్లకు గాయాలు**

**వర్షంలో మ్యాచ్ నిర్వహించడంపై వెల్లువెత్తిన విమర్శలు**

థాయ్‌లాండ్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతుండగా పిడుగుపడటంతో 24 ఏళ్ల సోఫ్వాన్ అవే అనే యువ ఆటగాడు ప్రాణాలు కోల్పోయాడు. మంగళవారం దక్షిణ థాయ్‌లాండ్‌లో జరిగిన ఈ దుర్ఘటనలో మరో 12 మంది ఆటగాళ్లు కూడా గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నిర్వాహకులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. గోలోక్ ఎఫ్ఏ కప్ అనే స్థానిక టోర్నమెంట్‌లో భాగంగా సోఫ్వాన్ అవే ఆడుతున్న శామ్‌కోల్ట్స్ జట్టు, అబూ ఎక్స్ నాంగ్ సిరిన్ జట్టు మధ్య మ్యాచ్ జరుగుతోంది. వర్షం పడుతున్నా ఆట కొనసాగుతుండగా, ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మైదానంలో పిడుగుపడింది. పిడుగుపాటుకు సోఫ్వాన్ నేలపై కుప్పకూలిపోయాడు. వెంటనే సహచర ఆటగాళు,, సిబ్బంది అతని వద్దకు పరుగెత్తారు. కానీ, అప్పటికే అతను కదలిక లేకుండా పడి ఉన్నాడు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ చీఫ్ థున్ సిరిఖుంత్ మాట్లాడుతూ.. "సంఘటనా స్థలంలో అత్యవసర వైద్య బృందాలు అతడిని కాపాడేందుకు అన్ని విధాలా ప్రయత్నించాయి. కానీ, తీవ్రమైన గాయాల కారణంగా సోఫ్వాన్ ప్రాణాలు నిలవలేదు" అని తెలిపారు. మలేషియాకు చెందిన 'బెర్నామా' న్యూస్ ఏజెన్సీ ఈ విషయాన్ని రిపోర్ట్ చేసింది. థాయ్‌లాండ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ కూడా సోఫ్వాన్ మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించింది. "ఈ విషాద సమయంలో అతని కుటుంబానికి, క్లబ్‌కు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం" అని తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఘటన తర్వాత, ప్రతికూల వాతావరణంలో మ్యాచ్ నిర్వహించడంపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. "తుపాను వాతావరణంలో మ్యాచ్‌లను ఆపడం తప్పనిసరి చేయాలి" అని ఒకరు కామెంట్ చేయగా, "నిర్వాహకులదే బాధ్యత, మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి" అని మరొకరు అభిప్రాయపడ్డారు. 'ది ఇండిపెండెంట్' కథనం ప్రకారం.. థాయ్‌లాండ్‌లో పిడుగుపాటు మరణాలు సాధారణమే. వ్యాధుల నియంత్రణ విభాగం డేటా ప్రకారం 2020 నుంచి 2024 మధ్య దేశవ్యాప్తంగా 283 మంది పిడుగుపాటుకు గురయ్యారని, వారిలో చాలామంది అక్కడికక్కడే మరణించారని ఆ కథనం పేర్కొంది.



# గిల్‌కు రెండుసార్లు గాయం.. తొలి టెస్టుకు ముందు భారత శిబిరంలో టెన్షన్



శ్రీలంకతో మూడు రోజుల వార్మప్ మ్యాచ్‌కు ముందు భారత టెస్టు జట్టుకు స్వల్ప ఆందోళన ఎదురైంది. కొలంబోలో గురువారం జరిగిన ప్రాక్టీస్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కుడి చేతికి రెండుసార్లు గాయమైంది. అయితే ప్రాథమిక పరీక్షల్లో అది అంత తీవ్రమైనదేమీ కాదని తేలడంతో జట్టు ఊపిరి పీల్చుకుంది. మొదట నెట్ ప్రాక్టీస్‌లో ఫాస్ట్ బౌలర్ గుర్నూర్ బ్రార్ బంతి గిల్ కుడి బొటనవేలికి బలంగా తాకింది. వెంటనే వైద్య సిబ్బంది వచ్చి చికిత్స అందించారు. బొటనవేలికి బ్యాండేజ్ వేసిన తర్వాత గిల్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగారు. ఆ తర్వాత స్పిన్ బౌలర్లను కూడా ఎదుర్కొంటూ సాధన కొనసాగించారు. అక్కడితో ఇబ్బంది ముగియలేదు. తర్వాత స్లిప్ క్యాచింగ్ ప్రాక్టీస్‌లో మరోసారి కుడి చేతికి బంతి బలంగా తాకింది. దీంతో కొద్దిసేపు సాధన ఆపి ఐస్ ప్యాక్ పెట్టుకున్నారు. అనంతరం మళ్లీ ప్రాక్టీస్ పూర్తి చేశారు. ఎలాంటి ఫ్రాక్చర్ లేదని వైద్య బృందం స్పష్టం చేసినట్లు సమాచారం. ఆగస్టు 15 నుంచి గాలే వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానున్న వేళ ఈ ఘటన భారత జట్టులో కాస్త ఆందోళన కలిగించింది. ఇప్పటికే గాయాల కారణంగా సిరీస్‌కు బుమ్రా దూరమయ్యాడు. వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా కూడా అందుబాటులో లేరు. సాయి సుదర్శన్ కాలివేలు గాయం నుంచి కోలుకుంటూ బెంగళూరులోనే ఉన్నాడు. ఈ పరిస్థితుల్లో గిల్ పూర్తిస్థాయిలో ఫిట్‌గా ఉండటం జట్టుకు ఎంతో కీలకం. వార్మప్ మ్యాచ్‌లో గిల్ బరిలోకి దిగే అవకాశమే ఉన్నా.. ఫీల్డింగ్ సమయంలో అతనిపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇటీవల టెస్టుల్లో అద్భుత ఫామ్‌లో ఉన్న గిల్.. గత 10 మ్యాచుల్లో 1,109 పరుగులు చేసి ఆరు సెంచరీలు నమోదు చేశారు. శ్రీలంక పిచ్‌లకు అలవాటు పడేందుకు ఈ వార్మప్ మ్యాచ్ అతనికి కీలకంగా మారనుంది.

# ధోనీ గది ఎప్పుడూ తెరిచే ఉంటుంది.. కానీ ఒక కండిషన్: ఆసక్తికర విషయాలు చెప్పిన రహానే

**ధోనీ అందరిలాంటి సాధారణ వ్యక్తి అని చెప్పిన రహానే**

**అతని గది తలుపులు సహచరుల కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయని వెల్లడి**

**కానీ తలుపు మూసి ఉంటే మాత్రం లోపలికి ఎవరికీ అనుమతి ఉండదని స్పష్టీకరణ**

**సిరీస్‌ల సమయంలో సోషల్ మీడియా యాప్‌లను డిలీట్ చేస్తానని వెల్లడి**

**బెన్ స్టోక్స్ సలహాతోనే ఈ అలవాటు చేసుకున్నానని తెలిపిన రహానే**

టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ చాలా ప్రశాంతమైన, సాధారణ వ్యక్తి అని, సహచర ఆటగాళ్ల కోసం అతని గది తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని సీనియర్ క్రికెటర్ అజింక్యా రహానే అన్నాడు. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రహానే, ధోనీతో తనకున్న అనుబంధాన్ని ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నాడు. రహానే మాట్లాడుతూ.. "ధోనీ చాలా కూల్, అందరిలాగే ఓ సాధారణ మనిషి. అతని గది తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. చాలాసార్లు మేం 10 నుంచి 15 మంది, కొన్నిసార్లు జట్టు మొత్తం ఆయన గదిలోనే ఉండేవాళ్లం. అయితే, అతని గది తలుపు మూసి ఉంటే మాత్రం ఎవరూ లోపలికి వెళ్లే సాహసం చేసేవారు కాదు" అని గుర్తుచేసుకున్నాడు. రహానే తన అంతర్జాతీయ అరంగేట్రం (టెస్టు, వన్డే, టీ20) ధోనీ కెప్టెన్సీలోనే చేయడం, ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున కూడా కలిసి ఆడటం గమనార్హం. ఇదే సందర్భంగా తాను సిరీస్‌ల సమయంలో మానసిక ప్రశాంతత కోసం సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండేవాడినని రహానే వెల్లడించాడు. "సిరీస్ జరుగుతున్నప్పుడు నేను అన్ని సోషల్ మీడియా యాప్‌లను డిలీట్ చేస్తాను. 2017లో ఐపీఎల్‌లో కలిసి ఆడినప్పుడు ఇంగ్లండ్ ఆటగాడు బెన్ స్టోక్స్ ఈ సలహా ఇచ్చాడు. అప్పటినుంచి దీన్ని పాటిస్తున్నా" అని చెప్పాడు. గదిలో ఉన్నప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో ఏదైనా చూడటం, పుస్తకాలు చదవడం, కుటుంబంతో మాట్లాడటం వంటివి చేయడం ద్వారా మానసికంగా ఉల్లాసంగా ఉండేవాడినని రహానే వివరించాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ‘దిష్టంతా పోవాలే’.. నాని ఒక్క డైలాగ్‌తో దద్దరిల్లిన ‘ప్యారడైజ్’ టీజర్



**విడుదలైన ‘ది ప్యారడైజ్’ టీజర్**

**మాస్ లుక్‌లో ఆకట్టుకుంటున్న నాని**

**ప్రత్యేకంగా నిలిచిన యాక్షన్ సన్నివేశాలు**

**వైరల్ అవుతోన్న ‘దిష్టంతా పోవాలే!’ డైలాగ్**

**అనిరుధ్ బీజీఎంతో టీజర్‌కు మరింత బలం**

**వచ్చే నెల 24న సినిమా విడుదల**

టాలీవుడ్ హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ‘ది ప్యారడైజ్’ సినిమా నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీజర్ విడుదలైంది. షూటింగ్ చివరి దశకు చేరుకున్న వేళ వచ్చిన ఈ టీజర్ సోషల్ మీడియాలో మంచి స్పందన అందుకుంటోంది. టీజర్‌లో నాని ఇప్పటివరకు కనిపించని మాస్ లుక్‌లో కనిపించారు. యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను మరింత పెంచేలా ఉన్నాయి. చేతి నిండా బ్లేడ్లు పట్టుకుని కనిపించే సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ‘దిష్టంతా పోవాలే’ అంటూ నాని చెప్పిన డైలాగ్ అభిమానులను బాగా ఆకట్టుకుంటోంది. టీజర్‌కు అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం మరో హైలెట్‌గా నిలిచింది. ప్రతి యాక్షన్ సీన్‌కు తగ్గట్టుగా వచ్చిన బీజీఎం టీజర్‌కు మరింత బలం తీసుకొచ్చింది. విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ సినిమాలో నాని సరసన కాయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నారు. టీజర్‌కు వస్తున్న స్పందనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ‘ది ప్యారడైజ్’ వచ్చే నెల 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ‘కొరియన్ కనకరాజు’లో వరుణ్ కొత్త రూపం.. ఇప్పటివరకు చూడని పాత్ర అంటున్న హీరో

వరుణ్ తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ తెరకెక్కించిన హారర్ కామెడీ ‘కొరియన్ కనకరాజు’ ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సినిమా గురించి వరుణ్ తేజ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. కడుపుబ్బా నవ్వించే పూర్తి వినోదాత్మక చిత్రంగా ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశాడు. మంచి వినోదాత్మక సినిమా చేయాలన్న ఆలోచన చాలా రోజులుగా ఉందని వరుణ్ చెప్పాడు. కొవిడ్ తర్వాత ఎక్కువగా సీరియస్, యాక్షన్ కథలే వచ్చాయని, అలాంటి సమయంలో మేర్లపాక గాంధీ చెప్పిన ఈ కథ తనకు బాగా నచ్చిందన్నాడు. కథ విన్నప్పుడల్లా తాను కూడా ప్రేక్షకుడిలాగే ఆలోచిస్తానని చెప్పాడు. హీరోలు అన్ని రకాల పాత్రలు చేయాలని తాను నమ్ముతానని వరుణ్ తెలిపాడు. పొడవుగా ఉండే హీరోలకు కామెడీ సరిపోదనే అభిప్రాయం సరికాదన్నాడు. పాత్రను బాగా రాస్తే కామెడీ సహజంగానే పండుతుందని చెప్పాడు. ఈ సినిమాలో నవ్వులతో పాటు యాక్షన్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని వెల్లడించాడు. సినిమా ప్రచార కార్యక్రమాలు కూడా కొత్తగా ఉండాలని భావించామని వరుణ్ చెప్పాడు. అందుకే సినిమా స్వభావానికి తగ్గట్టే ప్రమోషన్స్ నిర్వహించినట్లు తెలిపాడు. నటుడు సత్యతో తనది మంచి అనుబంధమని, ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను బాగా నవ్విస్తాయని అన్నాడు. సత్యలో గొప్ప నటుడు కూడా ఉన్నాడని ప్రశంసించాడు. కథానాయిక రితికా నాయక్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడిందని చెప్పాడు. ఈ సినిమా కోసం కొరియన్ భాష కూడా నేర్చుకున్నట్లు వరుణ్ వెల్లడించాడు. కొత్త విషయాలు నేర్చుకోవడం తనకు ఎప్పుడూ ఇష్టమేనని చెప్పాడు. ఒకే సినిమాలో రెండు భిన్నమైన బాడీ లాంగ్వేజ్‌లు, రెండు రకాల మనస్తత్వాలు చూపించే అవకాశం రావడం నటుడిగా ఎంతో సంతృప్తినిచ్చిందన్నాడు. కొంతమంది ఈ సినిమాను ‘ఓజీ’తో పోలుస్తున్నారని వస్తున్న చర్చలపై కూడా వరుణ్ స్పందించాడు. తమ సినిమాకు ‘ఓజీ’తో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశాడు. అలాగే ఈ సినిమాలో తనను ఇప్పటివరకు కనిపించని కొత్త శైలిలో దర్శకుడు చూపించారని చెప్పాడు. నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా సినిమా నిర్మించారని, తమన్ అందించిన సంగీతం సినిమాకు మరో ప్రధాన బలంగా నిలుస్తుందని అన్నాడు.



# తనపై వస్తున్న ఆర్‌ఎస్ఎస్ ముద్రపై మాధవన్ స్పందన

**నెటిజన్ల కామెంట్లకు తాను ప్రభావితం కానన్న మాధవన్**

**పీఎం, సీఎంలను ప్రశంసించడం తన బాధ్యత అని వ్యాఖ్య**

**‘ధురంధర్’ను ప్రచార చిత్రంగా అభివర్ణించడంపై ఆగ్రహం**

సోషల్ మీడియాలో తనపై వస్తున్న ‘సంఘ్ (ఆర్ఎస్ఎస్)’ ముద్రపై ప్రముఖ నటుడు ఆర్. మాధవన్ అత్యంత స్పష్టతతో స్పందించారు. నెటిజన్లు చేసే కామెంట్లకు తాను ప్రభావితం కానని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధాని లేదా ముఖ్యమంత్రులు మంచి పనులు చేస్తే ప్రశంసించడం ఒక పౌరుడిగా తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన... తాను ఏ రాజకీయ పార్టీకీ వ్యతిరేకం కాదని, కేవలం మంచి పనులకే మద్దతు ఇస్తానని తెలిపారు. సోషల్ మీడియా ట్రోల్స్ తన సొంత ఆలోచనలను మార్చలేవని స్పష్టం చేశారు. ఇదే సమయంలో, ‘ధురంధర్’ సినిమాను ఒక ప్రచార (Propaganda) చిత్రంగా అభివర్ణించడంపై కూడా మాధవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత జాతీయ భద్రత, పాకిస్థాన్ నేపథ్యంలో సాగే ఈ కథ ఒక నేషనల్ సెక్యూరిటీ డ్రామా మాత్రమేనని వివరించారు. దేశ విజయాలను, ప్రాముఖ్యతను వెండితెరపై ప్రపంచానికి చూపించడాన్ని తప్పుగా చూడకూడదని, విమర్శల కోసం నిజాలను దాచడం తమ నైజం కాదని తేల్చి చెప్పారు.





# కులాలు, మతాలపై మీనా ఆసక్తికర వ్యాఖ్యలు

**కుల, మతాలకు ప్రాధాన్యత ఇవ్వకూడదన్న మీనా**

**మనిషి ప్రవర్తన, వ్యక్తిత్వానికే ప్రాధన్యత ఇవ్వాలని వ్యాఖ్య**

**తోటివారి పట్ల చూపే మానవత్వంలోనే నిజమైన గుర్తింపు ఉంటుందన్న మీనా**

కులం, మతం, లింగం వంటి వాటికి కాకుండా... మనిషి ప్రవర్తన, వ్యక్తిత్వానికే సమాజంలో అసలైన ప్రాధాన్యత ఇవ్వాలంటూ ప్రముఖ సినీ నటి మీనా చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె చెప్పిన సందేశం నెటిజన్ల మనసులను గెలుచుకోవడమే కాకుండా పెద్ద ఎత్తున ప్రశంసలు అందుకుంటోంది. భర్త మరణం తర్వాత జీవిత విలువలపై క్రమం తప్పకుండా స్పందిస్తున్న మీనా... “కులం, మతం, పుట్టిన ప్రాంతం, లింగం అనేవి మనం పుట్టాక వచ్చి చేరిన గుర్తింపులు మాత్రమే. వాటి సాధన కోసం మనమేమీ కష్టపడలేదు, కాబట్టి వాటిని చూసుకుని గొప్పలు చెప్పుకోవడంలో అర్థం లేదు” అని స్పష్టం చేశారు. ఒక మనిషి నిజమైన గుర్తింపు అతను చేసే పనులు, తోటివారి పట్ల చూపే మానవత్వంలోనే ఉంటుందని, వాటి గురించే గర్వపడాలని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో ఒక ఉత్తమమైన మనిషిగా ఉండేందుకు ప్రయత్నించాలని కోరారు. సమాజంలో సరైన దృక్పథాన్ని పెంపొందించేలా ఉన్న ఈ భావాలపై ప్రస్తుతం నెట్టింట విశేష చర్చ జరుగుతోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com